18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 8 ఫిబ్రవరి 2025 పేజీలు 8




## ఘనంగా ప్రారంభమైన రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

8



### విద్యార్థులకు కీలక సమయం..

# అలసత్వం వద్దు..

- పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయండి..
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..
- ఉపాధ్యాయులకు అత్యవసరమైతేనే శెలవు మంజూరు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో...



# పేటలో వర్గపోరు

- నాయకుల్లో రోజురోజుకు పెరుగుతోన్న అసహనం
- మాజీల ప్రభావంతో తెలుగుదేశం పార్టీలో ఎక్కువగా కనిపిస్తోన్న వర్గపోరు
- బెంబేలు ఎత్తుతున్న అధికారులు

(జగ్గయ్యపేట జనవరి 2 మేజర్ న్యూస్)

జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్న రాజకీయ ఒత్తిడి నాయకుల ఆధిపత్యం అంతర్గత కుమ్ములాట రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఉండదని అని చెప్పవచ్చు ఎందుకంటే జగ్గయ్యపేట నియోజకవర్గం కేంద్రంగా పనిచేసిన రాజకీయ చైతన్యం కలిగిన నాయకులు ఈ ప్రాంతం వారు ఎక్కువగా ఉన్నారు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే మాజీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి వర్గాల ఆధిపత్యం ఎక్కువగా కనిపిస్తుంది. వీరు రాష్ట్ర జిల్లా రాజకీయాలను శాసించే విధంగా హడావుడి చేస్తూ ఉంటారు కానీ పార్టీ అధికారం కోల్పోగానే వీరు ప్రభావం కనుమరుగై మచ్చుకైన కనిపించదు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రాబల్యం పూర్తిగా కోల్పోయిన సమయంలో శ్రీరాం కోటరీ తెలుగుదేశం పార్టీ పగ్గాలను చేపట్టి పేటలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగర వేసిన విషయం విధితమే. రాష్ట్రంలో టీడీపీ అధికారం ఉన్న లేకపోయినా నిరంతరం పార్టీ కోసం కష్టపడే శ్రీరాం బ్రదర్స్‌కు మాత్రం అధికారం లేని 2



### ఘనంగా చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి

# ప్రమాణ స్వీకార మహోత్సవం

- ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యం
- చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారధ్యంలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం
- నందిగామ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

2



(మొదటిపేజీ తరువాయి)

## పేటలో వర్గపోరు

సమయంలో చాలా కష్టపడి పార్టీని నిలబెట్టే దిశగా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు కానీ పార్టీ గెలిచిన వెంటనే వీరి ప్రభావం అంతగా కనిపించకపోవడంతో కార్యకర్తల్లో కొంత అసహనం ఏర్పడుతుంది. శ్రీరాం బ్రదర్స్‌ను నమ్ముకొని పార్టీకి అండగా నిలబడి పార్టీని గెలిపించిన కార్యకర్తలకు సరైన న్యాయం చేయలేని పరిస్థితులు శ్రీరాం బ్రదర్స్ ఉన్నట్లు కనిపిస్తుంది. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది మూడోసారి ప్రతిపక్ష హోదాను పోషించి నాలుగో సారి రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ రాష్ట్ర అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతో నాయకుల్లో కొంత అసహనం వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేపట్టడం నియోజకవర్గంలో మాజీల ప్రభావంతో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో వర్గపోరు ఎక్కువగా కనిపిస్తుంది దీనివలన శ్రీరాం బ్రదర్స్ అనుచరులకు సరైన గుర్తింపు పొందడం లేదు. ప్రస్తుత రాజకీయాలలో మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందాన గత వైసీపీ ప్రభుత్వంలో వన్ మ్యాన్‌షో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో తన మనుగడ, రాజకీయ లబ్ధి కోసం జనసేన పార్టీలో చేరడంతో మరో కొరకరాని కొయ్యగా జగ్గయ్యపేటలో రాజకీయ వాతావరణం ఏర్పడింది. తన అనుచరులను కాపాడేందుకు, తన ప్రభావంతో, కూటమితోనే ఉంటూ నిప్పుల కుంపటి పెట్టినట్టుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వంలో కూడా సమన్వయకర్త, అధికార ప్రతినిధుల మధ్య ఆధిపత్యం పోరుతో జగ్గయ్యపేటలో వాతావరణ వేడితో పాటు రాజకీయాల్లో వేడి కూడా రోజురోజుకి పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో పని చేసే అధికారులకు ఏ రాజకీయ నాయకుడు వత్తాసు పలకాలో ఏ పార్టీకి అనుకూలంగా పనిచేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నట్లు వినికిడి...

### ఘనంగా దొంతులమ్మ దేవాలయంలో నవగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన మహోత్సవం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక దొంతులమ్మ అమ్మవారి దేవాలయంలో నవగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని శంకుస్థాపన మహోత్సవం ఆలయ ముఖమండప శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరంకి సుబ్బారావు, ఆలయ అర్చకులు భాస్కర్ శర్మ,రవి వర్మ, కొల్లు రంగ నాయకులు, బొమ్మిడి మోహన్ రావు, బొమ్మిడి రామయ్య, మేడ రాజు, సైకం జగన్నాథ్ ప్రసాద్, ఆలయ పాలకవర్గం,భక్తులు పాల్గొన్నారు. లోల్లా కుటుంబ శాస్త్రి బ్రహ్మత్వంలో వారి శిష్యులు రాజేంద్ర శాస్త్రి తదితరులతో అత్యంత వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దొంతులమ్మ తల్లి 93వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి నిత్యం ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు, హోమ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాల్సిందిగా తెలియజేశారు.

### పంటల పరిశీలన



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు స్థానిక మోపిదేవి మండలం లోని నూకల వారి పాలెం గ్రామంలో మినుము పంటను పరిశీలించారు. కృష్ణా జిల్లాలో అన్ని ప్రాంతాలలో మినుము పంటకు అధికముగా రసాయన మందులతో పాటుగా బలం మందులను కలిపి పిచికారీ చేస్తున్నారని, వీటిని అధిక మోతాదులో వినియోగించడం ద్వారా పైరు రొట్ట గా పెరిగి పూత రావడం ఆలస్యమవుతుంది కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా సుధా రాణి రైతులకు వివరించారు. నీటి తడి అందిన తర్వాత మొక్కలు చనిపోయి తెగులు వ్యాప్తి ఎక్కువ అవుతుందని, దీని నివారణకు మెటలాక్సిల్‌ం మాంకోజెబ్ మందును 300 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ 300 మీ.లీ ఎకరానికి చొప్పున నేల తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఆకులపైన పిచికారీ చేసుకుంటే ఈ తెగులు ఉధృతి తగ్గదని తప్పనిసరిగా నేలను మందుతో తడపాలని సూచించారు తద్వారా శిలేంద్రం వ్యాప్తి తగ్గుతుందని సుధా రాణి వివరించారు. ఈ కార్యక్రమంలో డా. రేవతి, డా. వెంకట లక్ష్మీ, చల్లపల్లి వ్యవసాయ అధికారిని సాయి సింధు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కీలక సమయం.. అలసత్వం వద్దు..







**పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయండి..**

**చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..**

**ఉపాధ్యాయులకు అత్యవసరమైతేనే శెలవు మంజూరు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్:** రానున్న 30 రోజులు అత్యంత కీలక సమయమని.. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషిచేయాలని, అత్యవసరమైతే తప్ప శెలవులు పెట్టొద్దని.. జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఉపాధ్యాయులను ఆదేశించారు. మార్చి 17వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించన్నున నేపథ్యంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించేందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఇబ్రహీంపట్నం మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ ఆకస్మికంగా ఉదయం 8.55 నిమిషాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాహనం దిగి నేరుగా తరగతి గదులకు చేరుకున్నారు. అప్పటికే ఉపాధ్యాయురాలు పదవ తరగతి విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలిస్తూ పలు ప్రశ్నలు వేశారు. డిజిటల్ బోర్డుపై గణితం, సోషల్ స్టడీస్‌కు సంబంధించి విద్యార్థులతో సమాధానాలు రాయించారు. ఏ విషయాన్ని చదువుతున్నా 360 డిగ్రీ కోణంతో అధ్యయనం చేయాలని.. అప్పుడే నేర్చుకున్న విషయాలు ఇప్పటి పరీక్షలకే కాకుండా జీవితాంతం ఉపయోగపడతాయని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సుతో, నిత్యం నేర్చుకోవాలనే తపనతో ప్రశ్నిస్తూ, నేర్చుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగారని.. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి, ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టీని పరిశీలించి ఏడుగురు ఉపాధ్యాయులు శెలవు పెట్టడాన్ని గమనించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తున్న ఇలాంటి కీలక సమయంలో చిన్నచిన్న కారణాలతో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిందన్నారు. విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు సుమారు 40 రోజులు వ్యవధి మాత్రమే ఉందని ఈ సమయం ఎంతో కీలకమైనదన్నారు. ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన, నిబద్ధతతో విద్యార్థులపై దృష్టిపెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. తద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థుల తల్లిదండ్రులలో గౌరవం పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. విద్యార్థి సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఎదగాలంటే తల్లిదండ్రుల కంటే అధిక బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనన్నారు. పదవ తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు దోహదపడుతుందని లేదంటే ఆ విద్యార్థి జీవితమే చదువు లేనివాడిగా మిగిలిపోతుందని ఈ విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలన్నారు. ఈ దశలో సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు.

పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒత్తిడిని తట్టుకుని పరీక్షలను ప్రశాంతంగా వ్రాసేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. నూరు శాతం ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇప్పటి నుంచి ఉపాధ్యాయులు పరీక్షలు పూర్తయ్యేవరకు ప్రతిరోజు పాఠశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో పాటు మిగిలిన తరగతుల విద్యార్థులపై కూడా అంతే శ్రద్ధ కనపరచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీశ ప్రధానోపాధ్యాయునికి సూచించారు. ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.డేవిడ్ రాక్‌ఫెల్లర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.వరప్రసాద్, వీఆర్వో సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఎమ్మెల్యే కార్యాలయం నుండి మున్సిపల్ ఆఫీస్‌కి ర్యాలీ**

**ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యం**

**ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారధ్యంలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం**

**వాట్సప్ గవర్నెన్స్‌ను నందిగామ మున్సిపాలిటీలో అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తాం**

**నందిగామ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతాం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** గత వైసీపీ హయాంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారు.. వాటి పై విచారణ చేసి తప్పకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటాం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారితో పాటు ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కౌన్సిలర్లు, కూటమి నేతలు కాకానీ నగర్ కార్యాలయం నుండి నందిగామ మున్సిపల్ ఆఫీస్ కు ర్యాలీగా వచ్చి కమిషనర్ రమణబాబు పర్యవేక్షణలో ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య బద్ధంగా ఓటింగ్ ద్వారా మున్సిపల్ చైర్మన్ టీడీపీ దక్కించుకుందని తెలిపారు. నందిగామను అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటి పై విచారణ చేసి తప్పకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య వెల్లడించారు. ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యమని, ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారధ్యంలో నంది





గామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌ను నందిగామ మున్సిపాలిటీలో అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తామి, నందిగామ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఏ సంవత్సరంలో తనకు నేరుగా కలవచ్చని తనకు సలహాలు సూచనలు అందించాలని కోరారు. పట్టణాన్ని నందనవ అందంగా తీర్చిదిద్ది అభివృద్ధి పనులను తీసుకెళ్తానని సహచర కౌన్సిలర్లతో మమేకమై సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. అందరికీ మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సదుపాయాలతో..

# అత్యాధునికంగా పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్

**రాష్ట్రంలోనే అతిపెద్ద క్రిటికల్ కేర్ హాస్పిటల్‌గా అభివృద్ధి**

**మొత్తం 150 బెడ్లు.. 8 ఐసీయూలు, 100 క్రిటికల్ కేర్ బెడ్లు**

**'కార్పొరేట్ క్వాలిటీ.. ఎఫర్డబుల్ రియాలిటీ' నినాదంతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు**

**పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, సీఈవో డాక్టర్ పల్లెం ఆకాశ్**

**ఈ నెల 9వ తేదీన నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవం**



**విజయవాడ మేజర్ న్యూస్ :** గడచిన రెండున్నర దశాబ్దాలుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్న పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ను స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మల్టీ స్పెషాలిటీ, ట్రామా, క్రిటికల్ కేర్ సెంటర్ గా ఆధునీకరించామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోనే అతిపెద్ద క్రిటికల్ కేర్ సెంటర్ గా ఆధునీకరించబడిన నూతన హాస్పిటల్ ను ఈ నెల 9వ తేదీన లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో, సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు మాట్లాడుతూ.. పాతికేళ్ల క్రితం, 1999లో 20 పడకల ఆసుపత్రిగా తమ ప్రస్థానం ప్రారంభమైందని చెప్పారు. అక్కడి నుంచి రెండేళ్లలో 50 పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేశామని, 2007లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుచేశామని, 2011లో బైపాస్ సర్జరీలను ప్రారంభింవమని తెలియజేశారు. ఈ రెండున్నర దశాబ్దాల ప్రయాణంలో అనేక మైలురాళ్లను విజయవంతంగా అధిగమించామని.. 100 పర్సెంట్ సక్సెస్ రేటుతో ఏడువేలకు పైగా బెలూన్ యాంజియోప్లాస్టీలు నిర్వహించామని, 31 వేలకు పైగా యాంజియోగ్రాంలు, 99.97 శాతం సక్సెస్ రేటుతో 5,747 సీటీ సర్జరీలు, వంద శాతం సక్సెస్ రేటుతో 1,366 ప్రైమరీ పీటీసీఏఎస్ చికిత్సలు చేశామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు అత్యాధునిక పరిజ్ఞానాన్ని సముపార్జించుకుంటూ 10 లక్షల మందికి పైగా పేషెంట్లకు చికిత్సలందించామని పేర్కొన్నారు. 'కార్పొరేట్ క్వాలిటీ.. ఎఫర్డబుల్ రియాలిటీ' నినాదంతో ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. గతేడాది హాస్పిటల్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన తన కుమారుడు డాక్టర్ పల్లెం ఆకాశ్ నేతృత్వంలో, ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలనే సంకల్పంతో ప్రపంచ స్థాయి సదుపాయాలతో మల్టీ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ సెంటర్ గా పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటరును అభివృద్ధి చేశామని డాక్టర్ పెద్దేశ్వరరావు వివరించారు. అనంతరం, డాక్టర్ పల్లెం ఆకాశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో అతిపెద్ద క్రిటికల్ కేర్ సెంటర్ గా తమ హాస్పిటల్ ను తీర్చిదిద్దామన్నారు. మొత్తం 150 బెడ్లు.. 8 ఐసీయూలతో 100 క్రిటికల్ కేర్ బెడ్లతో వివిధ విభాగాల వైద్య సేవలను ఒకేచోట అందిస్తామని తెలిపారు. కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, ఆర్థోపెడిక్, ట్రామా తదితర విభాగాలకు సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో సేవలందిస్తారని డాక్టర్ ఆకాశ్ వివరించారు. ఈ నెల 9వ తేదీ జరిగే ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, స్టార్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ మన్నం గోపీచంద్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సీహెచ్. ప్రసాద్ బాబు, డాక్టర్ ఎస్. భాను ప్రభాకర్, డాక్టర్ వి. సుశాంత్ రెడ్డి, డాక్టర్ సింధు చాగంటి, డాక్టర్ పవన్ సాయి పోతుల, డాక్టర్ కె. శ్రీనివాస్ బాబు, డాక్టర్ రామ్ ప్రతాప్ కొనకళ్ల, డాక్టర్ కె. రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విద్యా మేళాకు విశేష స్పందన

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐడీపీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని హోటల్ నోవాటెల్ అతిపెద్ద అంతర్జాతీయ విద్యా మేళా నిర్వహించారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ ఆస్ట్రేలియా, కెనడాలో ఉన్నత విద్య అభ్యసించదలచిన విద్యార్థులకు ఉపయోగకరంగా నిలిచింది. ఈ విద్యా మేళాలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఇరవైకి పైగా విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు హాజరయ్యాయి. ఈ మేళాకు 350 పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 42 శాతం పురుషులు, 58 శాతం మహిళలు ఉన్నారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ స్థాయిలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. తమ విద్యా లక్ష్యాలకు అనుగుణంగా వ్యక్తిగత సలహాలు, మార్గదర్శకాన్ని పొందారు. ఆస్ట్రేలియా, కెనడా పట్ల విద్యార్థుల మక్కువ మరింత బలంగా కనిపించింది. ఈ విద్యా మేళాలో కోర్సు ఎంపిక, విశ్వవిద్యాలయాల ఎంపిక, ఇంటర్న్‌షిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, విద్యా రుణాలు, వీసా ప్రక్రియ, ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఐడీపీ ఎడ్యుకేషన్ రీజినల్ డైరెక్టర్ (దక్షిణాసియా, కెనడా, లాటిన్ అమెరికా) పియూష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన సమాచారం, వనరులు, నిపుణుల మార్గదర్శనం అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. ప్రపంచ స్థాయిలో విజయం సాధించేందుకు కావాల్సిన పూర్తి అవగాహనను అందించడమే తమ లక్ష్యమన్నారు. విద్యార్థుల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి ఐడీపీ ఎడ్యుకేషన్ ఉచిత సేవలు అందిస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు ప్రక్రియలో సహాయం, వీసా మార్గదర్శకం, విదేశీ విద్యకు వెళ్లే ముందు అవసరమైన సూచనలు ఇస్తున్నామని చెప్పారు.




## చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చిత్తడి నేలలను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని ఎన్ జి సి జిల్లా కోఆర్డినేటర్ భట్టా సురేష్ కుమార్ అన్నారు. చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ గ్రీన్ కోర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవనిగడ్డ నియోజకవర్గం లోని ఉన్నత పాఠశాలల గ్రీన్ టీచర్ కి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ జీ సి జిల్లా కోఆర్డినేటర్ భట్టా సురేష్ కుమార్ చిత్తడి నేలల పరిరక్షణ ఏ విధంగా చేయాలో ప్రజలలో అవగాహన కలిగించడం తో పాటు చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ రకాల పోటీలను గురించి అవగాహన కలిగించారు. ఈ వర్క్ షాప్ లో క్లస్టర్ కోఆర్డినేటర్ కొమ్మినేని ఉదయకుమార్ మాట్లాడుతూ చిత్తడి నేలల ప్రాముఖ్యత, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం గురించి విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలోని గ్రీన్ టీచర్ లు పాల్గొన్నారు.

## నాగమణికీ దాతల సహాయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** షుగర్ వ్యాధితో బాధపడుతూ రెండు కాళ్లు తొలగించాల్సిన నిర్భాగ్యురాలు కాకి నాగమణి కి వైద్య ఖర్చులకి ఆర్థిక సాయం చేయమని కోరిన ప్రకటనకు స్పందించిన పలువురు దాతలు ఫోన్ పే ద్వారా రూ.20,600 లు పరోక్షంగా రూ. 25000 ల రూపాయలు ఆర్థికంగా అందించారని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో నాగమణి కి కుడి కాలు తొలగించి, మరో కాలు వేళ్ళు తొలగించారని ఆమెను పరామర్శించిన దోవా గోవర్ధన్ దాతలు అందించిన ఆర్థిక సహకారాన్ని ఆమెకు అందించి ధైర్యం చెప్పినట్లు తెలిపారు. నిరుపేద మహిళ ఆపద సమయంలో వైద్య ఖర్చులకు సహాయం కోరగా పెద్ద మనసుతో సహాయం చేసిన దాతలకు నాగమణి కృతజ్ఞతలు తెలిపిందని గోవర్ధన్ చెప్పారు.




## విటమిన్ బీ ప్రయోజనాలపై న్యూరోబియన్ 'సబ్సే బడాబి' క్యాంపెయిన్

**విజయవాడ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** భారత్‌లో దాదాపు సగం మంది వయోజనులు విటమిన్ బీ లోపం లక్షణాలతో బాధపడుతున్నారని పీ అండ్ జీ హెల్త్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాటే తెలిపారు. ఇది ప్రధానంగా నాడీ సంబంధిత సమస్య అయిన పెరిఫెరల్ న్యూరోపథీ వల్ల కలుగుతుందన్నారు. ఈ చిన్న చిన్న లక్షణాలు ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడతాయని పేర్కొన్నారు. అర్థం కాని స్థాయిలో పెరిగిన విటమిన్ బీ లోపం రోజువారీ జీవితంలో ఇబ్బందులను కలిగించడమే కాకుండా, నడక, ఇతర శారీరక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. నాడీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో భారతదేశంలో న్యూరోబియోన్ తన 'సబ్ సె బడాబీ' ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. ఈ ప్రచారం ద్వారా విటమిన్ బీ ప్రాముఖ్యతను, నాడీ నష్టం ప్రారంభదశలో గుర్తించడం ఎంత అవసరమో తెలియజేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. భారతదేశపు లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ సహాయంతో సాధారణ విటమిన్-బీ మాత్రలతో పోలిస్తే న్యూరోబియోన్ విటమిన్-బీ మూడు రెట్లు ఎక్కువ ప్రభావశీలత కలిగి ఉందని ప్రచారం ద్వారా వివరించనున్నామని పేర్కొన్నారు.

## కాలిఫోర్నియా బాదంపప్పులతో ప్రేమ, ఆరోగ్యాన్ని వ్యాప్తి చేయండి



**విజయవాడ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** కాలిఫోర్నియా బాదంపప్పులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయి. అవి మీ ప్రియమైనవారి ఆరోగ్యం పట్ల మీ శ్రద్ధను కూడా ప్రదర్శిస్తాయి. ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదంపప్పులు విటమిన్ ఈ, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్య కొవ్వులు, ప్రోటీన్ యొక్క సహజ మూలం. ఈ బాదంపప్పులు విస్తృత శ్రేణి ఆరోగ్య ప్రయో జనాలను అందిస్తాయి. రోజువారీ దినచర్యలో బాదంపప్పులను చేర్చుకో వడం వల్ల గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, బరువు నిర్వహణకు, రోగ నిరోధక శక్తికి మద్దతు ఇస్తుంది. 200 కంటే ఎక్కువ శాస్త్రీయ అధ్యయ నా లు వాటి వైవిధ్యమైన ఆరోగ్య ప్రయోజనాలకు మద్దతు ఇస్తున్నాయి. వాలెం టైన్స్ డే నేపథ్యంలో కాలిఫోర్నియా బాదంపప్పులతో ప్రేమ, ఆరోగ్యాన్ని వ్యా ప్తి చేయమంటూ ఫిట్‌నెస్, సెలబ్రిటీ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా, న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, ప్రముఖ నటి శ్రియ శరణ్, కాస్మోటాలజిస్ట్ డాక్టర్ గీతిక మిట్టల్, ప్రముఖ దక్షిణ భారత నటి వాణి భోజన్, ఆయుర్వేద నిపుణురాలు మధుమిత కృష్ణన్ ప్రోత్సహిస్తున్నారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ అమ్మకాలు ప్రారంభం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన సామ్‌సంగ్, భారతదేశంలో తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌కు రికార్డు స్పందనను పొందిందని, ఫలితంగా 4,30,000 కంటే ఎక్కువ ప్రీ-ఆర్డర్‌లు వచ్చాయని తెలిపింది. భారతదేశంలో గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో పోలిస్తే గెలాక్సీ ఎస్ 25 సిరీస్ కోసం ప్రీ-ఆర్డర్‌లు 20 శాతం ఎక్కువగా వచ్చాయి. ఫిబ్రవరి 7 నుండి, గెలాక్సీ ఎస్ 25 సిరీస్ రిటైల్ స్టోర్‌లలో, సామ్‌సంగ్ డాట్ కాం, అలాగే ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంటుంది. అల్ట్రా టైటానియం సిల్వర్‌బ్లూ, టైటానియం బ్లాక్, టైటానియం వైట్‌సిల్వర్, టైటానియం గ్రే రంగులలో గెలాక్సీ ఎస్ 25 లభిస్తుంది. గెలాక్సీ ఎస్ 25, గెలాక్సీ ఎస్ 25ప్లస్ లు నేవీ, సిల్వర్ షాడో, ఐసీబ్లూ, మింట్ రంగుల్లో అందుబాటులో ఉంటాయి.

## నేడు గుడ్లవల్లేరులో విద్యుత్ నిలిపివేత

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** 8వ తేదీ శనివారం గుడ్లవల్లేరు మండల పరిధిలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విద్యుత్ లైన్స్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని గుడివాడ ఏఇ జిబి శ్రీనివాసరావు తెలిపారు. కాబట్టి విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.



## సైబర్ నేరాలపై వినూత్న ప్రచారం

### స్టేట్ బ్యాంక్ మేనేజర్ మామిడాల సురేంద్ర

**కంచికచర్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినూత్న ప్రచారం చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం సైబర్ నేరాలపై బుర్ర కథ రూపంలో కళాకారుల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమం ఎస్ బి ఐ చేపట్టింది. ఉదయం 11-15 గంటలకు స్థానిక బస్టాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని నందిగామ రూరల్ సిఐ డి.చవాన్ లాంచనంగా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సిఐ బ్యాంక్ మేనేజర్ మామిడాల సురేంద్ర లు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బుర్రకథ రూపంలో చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం పలువురు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సై బి రాజు ప్రయాణికులు ప్రజలు పాల్గొన్నారు.

## అనాధలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అనాధలైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు 70 మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. షిరిడి సాయి అన్నదాన కమిటీ నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో మూడవ వార్డుకు చెందిన కొమ్మినేని ఉమామహేశ్వరరావు మాస్టర్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్రామ దేవత శ్రీలంక అమ్మవారి ఆలయం దగ్గర, వంతెన సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ఉంటున్న వృద్ధులు వికలాంగులు వితంతువులు అనాధలకు భోజనం ప్యాకెట్లను పంపి ణీ చేశారు. గత 12 సం.లుగా కరోనా సమయంలో సైతం నిత్యం అనా ధలకు అన్నప్రసాదాలు అందజేస్తున్న చిట్టా ప్రసాద్‌ను పలువురు అభినందించారు.

## గుడి ప్రతిష్టలో మొండితోక జగన్మోహన్ రావు



**చందర్లపాడు, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** మండలంలోని బొబ్బిలిపాడు గ్రామంలో అంకమ్మ తల్లి పోతురాజు గ్రామదేవతల దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు నిర్వహించారు. అనంతరం భక్తులకు గ్రామస్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వేలాదిమంది భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మణరావుని గెలిపించాలని ప్రజా సంఘాల ప్రచారం



**నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ప్రజా,పోరాటాలని బలపరచాలని నందిగామ పట్టణంలో కే ఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కృష్ణ,గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ, ఉద్యోగ ఉపాధ్యాయ, అధ్యాపక,పెన్షనర్లు, నిరుద్యోగ, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రజా సంఘాల,బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి,నిరంతరం కార్మికులకు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండే వ్యక్తి ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి అధికారం ఉన్న లేకపోయినా కార్మికుల కోసం ఉద్యోగుల కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం నిత్యం పోరాడే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు ని మొదటి ప్రాధాన్యత ఓటు వెసి గెలిపించాలని నందిగామ పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కే గోపాల్ సయ్యద్ ఖాసిం,జి గోపినాయక్,ప్రచార కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేతల అండతో అక్రమంగా రిజిస్ట్రేషన్

### ఎన్ని అక్రమ కేసులు పెట్టినా పంచాయతీ స్థలం కబ్జా కానివ్వం

### గ్రామ సర్పంచ్ గడికోట సీతయ్య



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** నగరానికి ఆనుకుని విజయవాడ రూరల్ మండలం అంబాపురం పంచాయతీలోని ఎఫ్‌సీఐ ఎంప్లాయిస్ కాలనీలో రూ. 20కోట్ల విలువైన 2,226 గజాల పంచాయతీ స్థలాన్ని రిటైర్డ్ అధికారి పి. జకరయ్య అనే వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గ్రామ సర్పంచ్ గడికోట సీతయ్య ఆరోపించారు. ఈ మేరకు అంబాపురం 1 వ లైన్ లోని హైకన్ హైట్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కో-అపరేటివ్ సొసైటీ సభ్యులు, లీగల్ బోర్డ్ కార్యదర్శి వేణుతో, కాలనీ వాసులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అంబాపురం పంచాయతీలోని ఎఫ్‌సీఐ ఎంప్లాయిస్ కాలనీ(విజయవాడ ఇన్నర్ రింగ్‌రోడ్డు వెంబడి)లో ఉన్న కామన్ సైట్‌ను కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారని వాస్తవానికి అది పంచాయితీ కి సంబంధించిన స్థలమని చెప్పారు. ఆ స్థలంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి గతంలోనే పంచాయతీ తీర్మాణం కూడా చేసిందని అయినా యథేచ్ఛగా కబ్జా చేశారని మండిపడ్డారు. నాలుగు దశాబ్దాల కిందట ఎఫ్‌సీఐ ఉద్యోగులు అంబాపురం పంచాయతీ పరిధిలో స్థలం కొనుగోలు చేసుకుని అప్పటి ఉడా అనుమతితో లే అవుట్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఉడా నిబంధనల ప్రకారం సుమారు 5,000 గజాలను సామాజిక అవసరాల కోసం అంబాపురం పంచాయతీకి అప్పగించారని తెలిపారు. ఈ స్థలంలోని కొంత భాగంలో పార్కు ఏర్పాటు చేశారని, మరికొంత స్థలాన్ని గతంలో కొందరు కబ్జా చేయగా, హైకోర్టు ఆదేశాల మేరకు వారంతా ఖాళీ చేశారని వివరించారు. ఇప్పుడు మళ్లీ పుల్లా జక్రయా అనే వ్యక్తి కొంతమంది పలుకుబడి నేతలతో కలసి కబ్జాకు పాల్పడ్డారని చెప్పారు. కాలనీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు క్రమంగా అభివృద్ధి చెందుతోందని, ప్రస్తుతం ఇక్కడ ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో 3,500 వరకు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. అయితే, ఈ కాలనీలో తాగునీటి వసతి లేదని చెప్పారు. వాటర్ ట్యాంక్ నిర్మించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని చెప్పారు. ఇందులో భాగంగా పంచాయతీకి చెందిన 2,226 గజాల్లో రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మించాలని ఇటీవల పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిందని చెప్పారు. అయితే, అనూహ్యంగా ఈ స్థలం తనదని రిటైర్డ్ అధికారి పి.జకరయ్య అనే వ్యక్తి ఫెన్సింగ్ వేయడం బాధాకరమన్నారు. జకరయ్య ఆరోపిస్తున్నట్లు స్థలం ఆయనది కాదని ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు కూడా తమ వద్ద ఉన్నాయని చెప్పారు. పంచాయితీ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోను కబ్జా కానియమని స్పష్టం చేశారు. పోలీసులు కూడా తన పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని దీని పై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.సి.ఐ ఎంప్లాయ్స్ సొసైటీ అధ్యక్షులు దండమూడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి రెడ్డి, కమిటీ సభ్యులు నాగేశ్వరరావు నాగేశ్వరరావు, నాయక్, అంబాపురం డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మోహన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామి ఆలయ పునః నిర్మాణానికి భారీ విరాళం



**గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం గన్నవరం గ్రామం పరిధిలోని మదర్ తెరిసా కాలనీలో గల స్వయంభు నాగేంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం పండితులు దిలీప్ కుమార్ ఆచార్యుల చే నిర్వహించారు. ఆలయ పునః నిర్మాణం నిమిత్తం కూచిపూడి శ్రీనివాసరావు, కృష్ణవేణి దంపతులు లక్ష రూపాయల నగదు విరాళం ఆలయ కమిటీ వారికి అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణ విషయంలో తమ సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలియజేశారు. ఎల్.నాగేశ్వర రావు 25 వేల రూపాయల విరాళం అందించినారు. కొణిజేటి వెంకట సాయిబాబు, వాణిశ్రీ దంపతులు 10,000 రూపాయల విలువ కలిగిన ఇత్తడి పూజ సామాగ్రి బహుకరించినారు. జనగం వెంకటేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు జనగం శ్రీనివాసరావు ధర్మపత్ని జనగం కృష్ణకుమారి 5000 రూపాయలు, తెలగం శెట్టి ప్రేమ్ చంద్, మానస దంపతులు 5000 రూపాయలు, కొల్లి శ్రీనివాసరావు, సరిత దేవి దంపతులు 5000 రూపాయలుగుడి నిర్మాణం నిమిత్తం గోంట్ల బాల శంకర్ 20 సిమెంట్ బస్తాలు విరాళంగా ఇచ్చి ఆలయ నిర్మాణం కొరకు తమ వంతు సహాయం అందిస్తున్నారు. ఆలయ నిర్మాణం లో పాలు పంచుకుని దాతలు ఎవరైనా వస్తురూపంగా కానీ, ధన రూపంగా సహాయము అందించి తోడ్పడవలసినదిగా నాగేంద్ర స్వామి ఆలయ కమిటీ వారు కోరుచున్నారు.



## అన్నా క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్ రమణబాబు

**నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** పట్టణంలోని అన్నా క్యాంటీన్ పురపాలక సంఘం కమిషనర్ ఇవి రమణ బాబు పరిశీలించారు. స్వయంగా ప్రజలకు అందజేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. శుభ్రతను పరిశీలించి ప్రజలకు స్వయంగా వడ్డించారు. అనంతరం పట్టణంలోని గాంధీ సెంటర్, మెయిన్ బజార్ ఏరియాలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు



**ఏ.కొండూరు మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం పై మండల వ్యవసాయ అధికారి షేక్.టిప్పుసుల్తాన్ ఏ కొండూరు రైతు సేవా కేంద్రంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం ఆర్‌టీఐ ఎంతో దోహదపడుతోందని అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలు అవగాహనలు సమాచార హక్కును విలువైన పౌర హక్కుగా గుర్తించిన నేపథ్యంలో సమాచార హక్కు చట్టాన్ని మే 11, 2005 లోక్ సభ లో ఆమోదించారని తెలిపారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అధికారి ఈ చట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తూ ఉంటారన్నారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రకారం రికార్డులు దస్తావేజులు మెమోలు ఈ-మెయిల్ అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర్వులు, రిజిస్టర్లు, కాంట్రాక్టులు, నివేదిక నమూనాలు, క్రోడీకరించబడిన సమాచార గ్రంథం లిఖితపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిక్షిప్తం చేయబడి ప్రతి అంశం సమాచార అధికారి సెక్షన్ - 8 లో ఇచ్చిన నిబంధనలకు లోబడి సమాచారం కాపీలను అర్జీదారునికి అందజేయాలని సూచించారు. ప్రజలు కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు అందించాలని తెలిపారు. పౌర సమాచార అధికారులు సకాలంలో సమాచారం ఇవ్వకుంటే చట్టం ప్రకారం అప్పీలేట్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలన సవ్యంగా ఉండాలన్నా, సత్యంకోసం, స్వేచ్ఛకోసం, నీతికోసం, ప్రజా శ్రేయస్సు కోసం, సంక్షేమ అభివృద్ధి ఫలాల కోసం ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా అమలు కావడానికి సమాచార హక్కు చట్టం వారధిగా నిలుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కె. సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# స్టెమి గుండెకు భరోసా అవగాహన సదస్సు



నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో గుండె జబ్బుల కారణంగా సంభవించే ఆకస్మిక మరణాలను నివారించేందుకు స్టెమి గుండెకు భరోసా అనే అవగాహన సదస్సు నందిగామ ఏరియా హాస్పిటల్‌లో ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారావమ్మ అధ్యక్షతన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు సమక్షంలో నిర్వహించారు. చాతి నొప్పి, భుజం లాగడం, ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి గుండెపోటు లక్షణాలు కలిగినప్పుడు మొదటి గంటలోపే ఏరియా హాస్పిటల్ నకు తీసుకొని వచ్చిన ఎడల 45 వేల రూపాయల ఖరీదు గల ఇంజక్షన్ ఉచితంగా నందిగామ హాస్పిటల్‌లో అందించారు. విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ లోగల గుండె వైద్య నిపుణులతో సంప్రదించి రోగిని ప్రత్యేక వాహనంలో విజయవాడకు పంపించడం జరుగుతున్నదని స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సంపత్ వివరించారు. ఇలా ముందుగానే సమాచారం ఇవ్వడం ద్వారా సమయం వృధా అవ్వకుండా అవసరమైన రోగులకు యాంజియోగ్రామ్, స్టంట్, గుండె ఆపరేషన్లు చేయడం జరుగుతుందని, ఈ ఇంజక్షన్ ద్వారా గుండెపోటు వలన సంభవించే మరణాలను నివారించవచ్చని స్పెషలిస్ట్ వైద్యులు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకువెళ్లి లక్షలకు వెచ్చించి సమయానికి అనుకూలంగా వైద్యం అందక ఎన్నో మరణాలను మన నందిగామ పరిసర ప్రాంత ప్రజలు చవిచూశారు ఇప్పటినుండి ఆ పరిస్థితులు ఉండవని వివరించారు లిఇప్పటివరకు నందిగామ పరిసర ప్రాంత ప్రజలు 12 మందికి ఈ ఇంజక్షన్ ఉచితంగా అందించి వారి ప్రాణాలను కాపాడారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గుండెపోటు జాగ్రత్తలు సంబంధించిన పోస్టర్లకు ఆవిష్కరించారు గుండె సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన లేకపోవడంతోనే ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆరోగ్య కార్యకర్తలు వీటిపై పూర్తి అవగాహనతో ఉండాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నర్సులు ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంగేజ్మెంట్లో కార్యక్రమంలో పాల్గొన్న బూరగడ్డ వేదవ్యాస్

మచిలీపట్నం మేజర్ న్యూస్ : శుక్రవారం మచిలీపట్నంలో కంచడం గ్రామం ఎక్స్ సర్పంచ్ గంధం సత్యనారాయణ మనవరాలు ఎంగేజ్మెంట్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్

## వివాహ మహోత్సవాలలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరంకు చెందిన కోటగిరి వెంకటేశ్వరరావు కుమారుడు నితీష్ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం పెండ్లికుమారుడు నితీష్ ని ఆశీర్వదించారు. వారికి, వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు రాయల వారి వివాహ వివాహ రిసెప్షన్ కు హాజరై వారిని ఆశీర్వదించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రమా బాయి జన్మదిన వేడుకలు



చల్లపల్లి మేజర్ న్యూస్ : త్యాగమయి, మాతా రమా బాయి అంబేద్కర్ జయంతి వేడుకలు మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామం లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్ లోని బాబాసాహెబ్ విగ్రహం వద్ద పుణ్య మూర్తుల చిత్రపటాలకు నీరాజనాలు అర్పించారు. ఈ కార్యకక్రంలో దాసి చందు బాబు, బూసీ చింతాలు, కాకి లీల, అంబేద్కర్ అభిమాని సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్దాల పండుకు బిషప్ ఆర్డినేషన్



గుడివాడ, మేజర్ న్యూస్: నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ ఏపీస్కోపోల్ డయాసిస్ తరపున సికింద్రాబాద్లోని హౌస్ ఆఫ్ జీసస్ చర్చ్ హాల్లో ఆంధ్ర, తెలంగాణ, చెన్నై ఇతర రాష్ట్రాల ఆర్చ్ బిషప్‌ల ఆధ్వర్యంలో బిషప్ ఆర్డినేషన్స్ బుధవారం రాత్రి నిర్వహించారు. కౌన్సిల్ చైర్మన్ ఆర్చ్ బిషన్ కాట్రగడ్డ మార్టిన్ నిర్వహణలో జరిగిన ఈ ఆర్డినేషన్ కార్యక్రమంలో గుడివాడ ప్రాంతంలో దశాబ్దాలుగా దేవుని సేవకులుగానే కాక, పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుత్తున్న విక్టరీ బాప్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దాల పండుకు బిషప్ ఆర్డినేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్స్ సి. హెచ్. ప్రియాంత్, జాన్ మార్కేండేయ, ఐజక్ దమేర, భాస్కరరావు, మణి, బి. కరణకర్, భాస్కరెడ్డి, జయకుమార్ దానియేల్, వివిధ రాష్ట్రల దైవ సేవకులు పాల్గొన్నారు.

## దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కృష్ణ మల్టీస్పెషాలిటీ దంత వైద్యశాలను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మల్టీ స్పెషాలిటీ వైద్యశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటులో విధంగా సేవా దృక్పథంతో మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు. ద్వారకా తిరుమల దేవస్థానం ధర్మకర్తల పాలకమండలి సభ్యులు రాజా ఎస్.వి నివృతరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సుధీర్ దంపతులకు బండారు ఇచ్చి శ్రీమత్ చౌడేశ్వరి దేవి సంబరం అప్పచెప్పిన ఉత్సవ కమిటీ

పెడన, మేజర్ న్యూస్ : ఈనెల 10 నుండి 13వ తారీకు వరకు స్థానిక బ్రహ్మపురములో అంగరంగ వైభవంగా జరగబోవు శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవాలు పురస్కరించుకుని పూజాక్రతువులు నిర్వహించు ఊటుకూరి ఏకనాథ సుధీర్ కుమార్ హేమ కనకదుర్గ నాగరాణి దంపతులకు, ఉత్సవ కమిటీ పెద్దలు బండారు( పసుపు, కుంకుమ కలిపిన) ను ఇచ్చి ఉత్సవాన్ని( సంబరం) అప్పగించారు. ఈ మేరకు బ్రహ్మపురం లో గల శ్రీ రామలింగ చౌడేశ్వరి భజన గుడి వద్దనుండి కర్పూర హారతి తో ప్రధాన రహదారి మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీ నుండి 13 వతేదీ వరకు స్థానిక బ్రహ్మపురంలో జరగబోవు శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్లింగ మహోత్సవాలలో దేవాంగ కుల భక్తులు, ఇతరులు ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బ్రహ్మపురంలో ఈ ఉత్సవాలు జరిగి సుమారు 16 సంవత్సరాలు అవుతుందని మరలా ఈ యొక్క ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కృష్ణాజిల్లాలో మహిళల భద్రత కోసం "ఉమెన్ సేఫ్టీ యాప్"పై అవగాహన కార్యక్రమం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు, మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉమెన్ సేఫ్టీ యాప్" యొక్క సేవల గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తూ మహిళలచే వాటిని డౌన్లోడ్ చేయించడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా శక్తి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు,వ్యాపార సముదాయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మహిళా వసతి గృహాలు, ఫ్యాక్టరీలు వంటి చోట్ల మహిళలకు ఈ యాప్ యొక్క ఉపయోగాలను వివరించడంతో పాటు, ప్రతిఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవాలని ప్రోత్సహిస్తున్నారు. పోలీస్ సిబ్బంది మహిళల ఫోన్లలో ఉమెన్ సేఫ్టీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించి, దాని ఉపయోగాలను వివరించడంతో పాటు, ప్రాక్టికల్ డెమో కూడా అందిస్తున్నారు. అదేవిధంగా మహిళలు, బాలికలలో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా లైంగిక వేధింపులు,ఆత్మరక్షణ పద్ధతులు, చట్టపరమైన హక్కుల గురించి వారికీ వివరించడం ద్వారా మహిళల్లో ధైర్యాన్ని,ఆత్మ విశ్వాసాన్ని పెంచడం జరుగుతుంది.

## మహిళా రక్షణ యాప్ ను ప్రతీ ఒక్కరూ ఫోన్లో ఉంచుకోవాలి

### యాప్ ను డౌన్లోడ్ చేయించిన మహిళా ఎస్ఐ జాస్మిన్



గుడివాడ, మేజర్ న్యూస్: మహిళా రక్షణ యాప్(ఉమెన్ సేఫ్టీ యాప్) ను ప్రతీ మహిళా తమ సెల్ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని మహిళా ఎస్ఐ జాస్మిన్ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో శక్తి టీమ్ మహిళా కానిస్టేబుళ్లతో కలిసి సెల్ ఫోన్లలో మహిళా రక్షణ యాప్ డౌన్లోడ్ చేయించే కార్యక్రమాన్ని గుడివాడలోని పలు ప్రాంతాలలో చేపట్టారు. నేడు ప్రతీ మహిళ వద్ద సెల్ ఫోన్లు ఉంటున్నాయని, ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉంటే ఏదేనీ ఆపద సమయాల్లో సమాచారం ఇచ్చి పోలీసుల నుంచి రాక్షణ పొందవచ్చని ఎస్ఐ జాస్మిన్ వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ మహిళా కానిస్టేబుల్ స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆటల పోటీల్లో రాణించడం అభినందనీయం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : కానూరు పంచాయతీ లోని వన్నారు కానూరు హైస్కూల్ విద్యార్థులు చదువులోనే కాక ఆటలు పోటీల్లో కూడా రాణించడం అభినందనీయమని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. వన్నారు కానూరు ఉన్నత పాఠశాలలో గోపు సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ జనవరి 31, ఫిబ్రవరి 4వ తేదీల్లో తాళ్లపాలెం హైస్కూల్ లో జరిగిన సబ్ జోన్ టెన్నికాయిట్, కబడ్డీ పోటీల్లో విన్నర్స్ గా, కో..కో లో రన్నర్స్ గా, గోగినేనిపాలెం హైస్కూల్ లో జరిగిన సెంట్రల్ జోన్ పోటీల్లో ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని (టెన్నికాయిట్ రన్నర్స్ గా) గెలుపొందడం జరిగిందని, ఇది అభినందించదగ్గ విషయమని, గ్రామానికి పేరు తీసుకువచ్చిన ఆణిముత్యాలను సత్కరించడం మనందరి బాధ్యత అని అన్నారు. విజేతలకు శుక్రవారం బహుమతులు ఇవ్వడం జరిగిందని గోపు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్. ఎమ్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు,కూటమి నాయకులు దివి మహేష్, బొమ్మిడి ఏడుకొండలు, గోపు నరేష్, ఈమని యేసు, గమిడి ఇమాన్యుయెల్ గమిడి ప్రదీప్ పాల్గొన్నారు.

## టీడీపీ బుడిపూటి వెంకట్రావు మామ కోట దాసు మృతి

### నివాళులర్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు బుడిపూటి వెంకట్రావు మామగారు కోట దాసు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం మైలవరం పట్టణంలోని చినహరిజనవాడలో వారి నివాసానికి వెళ్లి, కోట దాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యం



**కంచికచర్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :** సమాజంలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని కంచికచర్ల ఎస్సై బి రాజు సూచించారు. స్థానిక విజయరాణి హై స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన శుక్రవారం కల్పించారు. ఈ కార్యక్రమములో కంచికచర్ల ఎస్ ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ఈవ్ టీజింగ్ చేయకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే మైనార్టీ తీరకుండా వాహనాలు నడపరాదని, రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిబంధన పాటించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ క్రీస్తు రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కాలజ్ఞాన ప్రదాత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ 47వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. చల్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ధ్వజ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, అఖండ జ్యోతి నిర్వహించారు. వేద పండితులు కొండిపర్తి లీలా జయకృష్ణమాచార్యులు తమ బృందంతో కలిసి పూసపాటి సాయి కమల్ దంపతులు, కవులూరి పేరయ్యచారి దంపతులు, పట్నాల నాగమల్లేశ్వరరావు దంపతులు, శామీరుపేట నాగ వెంకట జయకాంత్ దంపతులచే శ్రీస్వామి వారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శామీరుపేట సాయిబాబు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కోశాధికారి కేశనకుర్తి శరత్ బాబు, అడ్డాడ ప్రసాద్ బాబు, అడ్డాడ వెంకటేశ్వరరావు, డోలా శ్రీనివాసరావు, కేశనకుర్తి రవి, అయ్యంకి నాగ బ్రహ్మాచారి ఏర్పాట్లు పర్యవేక్షించారు.



## విద్యుత్ మరమ్మత్తులతో శని, ఆదివారాల్లో పలుప్రాంతాల్లో సరఫరా నిలిపివేత

**గుడివాడ, మేజర్ న్యూస్:** విద్యుత్ సబ్ స్టేషన్లలో 220, 33 కేవీ బస్ కండక్టర్ల ఆధునీకరణ పనులతో గుడివాడ సబ్ స్టేషన్ లో పలుప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు ఓఅండ్ఎం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బస్ కండక్టర్ ఆధునీకరణ లో సాంకేతిక మరమత్తులు చేయవలసి ఉన్నదని దీంతో ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం వరకు, మరికొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాను నిలియాల్సి ఉందన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# అభివృద్ధికి అండగా నిలుద్దాం

### కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

### ఓటుతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని, కోరిన మచిలీపట్నం టీడీపీ నాయకులు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి.. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో యువత కీలకంగా వ్యవహరించాలని అన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమికి యువత మద్దతును తెలియజేయాలి. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు కూడా కూటమి అభ్యర్థిని గెలిపించుకోవాలి. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలి. టౌన్ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క పట్టభద్రునితో కూడా ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలి. మచిలీపట్నంలో ఉన్న 10,176 ఓట్లున్నాయి. నూటికి నూరు శాతం కూటమి అభ్యర్థికి పడేలా చూడాలి. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు కూడా కూటమి అభ్యర్థికి వేసేలా చేసి రాష్ట్రాభివృద్ధికి మద్దతు పలకాలి. కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజార్టీతో గెలిపించేలా బందరు ఓటర్లు ముందుకు రావాలి.ప్రతి ఒక్కరు కూడా ఓటును సద్వినియోగం చేసుకోవాలి. గత ఐదు సంవత్సరాల పాటు యువతను జగన్ రెడ్డి నీరుగార్చారు. అన్ని వ్యవస్థల్ని దెబ్బతీశారు. ఆరు నెలల్లో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిన కూటమి ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్లు మద్దతు పలకాలి. ఇప్పటికే 133 పరిశ్రమలు నిర్మాణాలకు సిద్ధంగా ఉన్నాయి.4.50 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించారు. మన బందరుకు కీలకంగా ఉండే బందరు పోర్టు పనుల్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఇప్పటికే బందరులో 40 వేలకు పైగా ఉద్యోగావకాశాలు దక్కాయి.గత ఐదు సంవత్సరాలు యువత ఎదుర్కొన్న ఇబ్బందులు, అవస్థలను గుర్తు చేసుకుని యువత ముందుకు రావాలి.అమరావతి,పోలవరం అభివృద్ధిని చూసి యువత ఓట్లు వేయాలి.వచ్చే విద్యా సంవత్సరానికి ముందే డీఎస్సీ పూర్తి చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వ నిబద్ధతను చూడండి. సూర్య ఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేలా వినూత్న ప్రయోగానికి సిద్ధమయ్యాం. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను, జరగబోయే మేలును గుర్తించి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత,అక్కుమతి రాజా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జ్ఞానసాయి మందిర 18వ వార్షికోత్సవాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిర, తాజుద్దీన్ కుటీర్ 18వ వార్షికోత్సవ వేడుకల్ని శుక్రవారం ఆ మందిర ప్రధాన నిర్వాహకుడు ఎలమంచిలి నాగమోహన్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువజామున 5గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, కలశ స్థాపన, మంటపారాధన, శ్రీ లక్ష్మీ గణపతి సహిత శ్రీ దత్తసాయి సర్వ దేవతా గాయత్రీ హవనము, సప్త వింశతి కలశ స్థాపన పంచామృత సహిత సుగంధ ద్రవ్యాభిషేకం, విశేష అర్చనలు సువర్ణ పుష్పార్చన, విశేషాలంకారాలను వేద పండితులు నిర్వహించి, చందనోత్సవం, పల్లకీసేవ కార్యక్రమాల్ని చేపట్టారు. వ ఎందిర నిర్వాహకులు దుగ్గిరాల శేషుబాబు, దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు ఉన్నారు.

## ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోవాలి

### బాండెడ్ లేబర్ రద్దు దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**చల్లపల్లి మేజర్ న్యూస్:** అణచివేయబడిన కార్మికులు ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది పరిశి సరస్వతి కోరారు. శుక్రవారం చల్లపల్లి కోమలా నగరులో బాండెడ్ లేబర్ రద్దు దినోత్సవం నిర్వహించారు. ఏపీ ఎస్.ఎస్.టీ లీగల్ సర్వీస్ అథారిటీ చేపట్టిన బాండెడ్ లేబర్ రద్దు దినోత్సవాన్ని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ కేవీ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో మొవ్వ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి రాజన్ ఉదయ్ ప్రకాష్ పర్యవేక్షణలో న్యాయ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్యానల్ లాయర్ సరస్వతి మాట్లాడుతూ బాండెడ్ లేబర్ రద్దు దినోత్సవంపై అవగాహన కలిగించారు. పారా లీగల్ వాలంటీర్ల సేవలు వివరించారు. సమస్యలు వచ్చినప్పుడు నిర్భయంగా కోర్టును ఆశ్రయించి న్యాయ సహాయం పొందాలని కోరారు. ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశాలు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే క్రమంలో ఏమైనా ఆటంకాలు ఎదురైతే పారా లీగల్ వాలంటీర్ల ద్వారా అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చల్లపల్లి, ఘంటసాల మండలాల పారా లీగల్ వాలంటీర్లు పసుపులేటి నాగలక్ష్మి, ఉప్పు మంజూష, జ్యోతి రంజని పాల్గొన్నారు.

## ఘనంగా సత్యన్నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన గుడ్లవల్లేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి 72వ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారిని వేద పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ పెండ్లి కుమారుడిని చేశారు. వివిధ రకాల పుష్పాలంకరణలతో భక్తులకు స్రీలకు దర్శనమిచ్చారు. తొలుత స్వామివారికి వేద పండితులు విశేషాభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో హోమాల్ని వేద పండితులు చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు పొట్లూరి సత్యనారాయణ, జ్యోతి దంపతులు ఉభయదాతలుగా ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

## కన్నుల పండువగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తెప్పోత్సవం



**మోపిదేవి మేజర్ న్యూస్:** సుప్రసిద్ద దేవస్థానంగా భాసిల్లుతున్న మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని స్వామివారి తెప్పోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్, ఆలయ అనువంశిక ధర్మకర్తలు చల్లపల్లి జమిందారుల వారసుల పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని దేవస్థానం ఎదుట ఉన్న స్వామివారి పుష్కరిణిలో కళ్యాణమూర్తుల తెప్పోత్సవం శోభాయమానంగా జరిగింది. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ ప్రత్యేక పూజలు చేసి తెప్పోత్సవాన్ని ప్రారంభించగా వేలాది భక్తులు తరలివచ్చి తిలకించారు. అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ ఆధ్వర్యంలో సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐలు సత్యనారాయణ, పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, చాణక్య పర్యవేక్షణలో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది భక్తుల కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. మిరుమిట్లు గొలిపే బాణాసంచా వెలుగుల మధ్య కన్నుల పండువగా జరిగిన తెప్పోత్సవం విజయవంతంగా జరిగింది. బ్రహ్మశ్రీ కొమ్మూరి ఫణి కుమార్ శర్మ బ్రహ్మత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మలతోపాటు ఆలయ పూజారుల వేదమంత్రాల నడుమ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

# సీఎంల పదవుల్లో, లక్షల కోట్ల దేశ సంపదలో, సుప్రీం కోర్ట్ జడ్జిల్లో వర్గీకరణ కావాలి

## కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం విలేకరుల సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో రెండు కులాలే 70 ఏళ్లు పరిపాలించారు.సామాజిక న్యాయం అంటే ఇదా? ఆ రెండు కులాలే అధికారాన్ని చెలాయించడం సామాజిక న్యాయమంటారా?? ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం జరిగిపోయిందని నాయకులు సంకలు ఎగరేసుకుంటున్నారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం జరగదు. రాజ్యాంగంలో ఎస్సీ ఉపకులాలను విడగొట్టాలని ఎక్కడా రాయలేదు. అవినీతి లేని సమాజం రావాలంటే, ఆదర్శవంతమైన నాయకులు రాష్ట్రానికి, దేశానికి కావాలి. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు తీర్పు ఇచ్చారు. అది ఆర్డర్ కాదు. డిజార్డర్. సుప్రీం కోర్టులో 33 మంది జడ్జీలు ఉంటే, అందులో 20 మంది బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఉన్నారు. సుప్రీంకోర్టు జడ్జిల్లో వర్గీకరణ తేవాలి. దేశ సంపదను ప్రజలందరికీ పంచాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరా గాంధీ ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేసింది. లక్షల కోట్ల దేశ సంపదలో వర్గీకరణ కావాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు బ్యాంకుల రుణాల్లో 50% రుణాలు ఇవ్వాలి.ఎస్సీ, ఎస్టీలు దేశ జనాభాలో 25% ఉన్నారు. కానీ బ్యాంకులు ఇస్తున్న అప్పుల్లో ఒక్క శాతం కంటే తక్కువగా ఇస్తున్నారు. మార్వాడీలకు, గుజరాతీలకు బ్యాంకులో అప్పులు ఇస్తున్నా యి. ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు బ్యాంకు రుణాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోంది. గుజరాత్ కు చెందిన ఒకాయన 45 వేల కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని, అందులో ఒక్క శాతం కట్టి, మోడీ సహకారంతో 99 శాతం రుణమాఫీ చేయించుకున్నాడు. దేశంలో ధరలు బాగా పెరిగిపోయింది. సామాన్య జనం నిత్యవసర వస్తువులను కొనలేకపోతున్నారు. అన్నింటిపై ట్యాక్స్ లు విపరీతంగా వసూలు చేస్తున్నారు. వాకింగ్ పైన, మొగుడు పెళ్ళానికి ముద్దు పెడితే ఈ రెండింటి పై మాత్రమే పన్ను లేదు. ఎస్సీ వర్గీకరణ పై మిశ్రా కమిషన్ తీరంగా ఖండిస్తున్నాను. వ్యతిరేకిస్తున్నాను. వెంటనే మిశ్రా కమిషన్ను రద్దు చేయాలి.గాంధీ మహాత్మా గాంధీ కావడానికి మచిలీపట్నం కారణమైంది. కానీ బందరు కీర్తి, ప్రతిష్టలు చరిత్రలో అడుగున పడిపోయింది. దేశంలో అంటరానితనం అంటే గాంధీకి తెలిసేలా చేసింది బందరుకు చెందిన ఆనాటి అంటరాని వారే.సౌత్ ఆఫ్రికాలో కూలి పనులకు వెళ్లిన బందరు అంటరాని వారి నుంచి గాంధీ అంటరానితనం గురించి తెలుసుకున్నారు.ఆ తర్వాత ఆయన ఇండియా కొచ్చి, దేశానికి స్వతంత్రం, అంటరానితనం నిర్మూలన పై దేశమంతా పర్యటించారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, కాంగ్రెస్ పార్టీ కృషి వల్ల అంటరానితనం కొంతవరకు తగ్గించగలిగాము.అంబేద్కర్ రాజ్యాంగ రచన ఆలోచన గాంధీ దే. గాంధీ,నెహ్రూ, అంబేద్కర్ తెలివితేటలు వల్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీలకు 15% రిజర్వేషన్లు ఇచ్చింది.సోనియా గాంధీ, అర్జున్ సింగ్ కృషి వల్ల వెనుకబడిన వర్గాలకు 27% రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో కల్పించబడింది. దళిత విభజన కుట్ర పూరిత ఆలోచన.ఈ కారణంగానే రాష్ట్ర విభజనకు దారితీసిందని అన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల మధ్య జన సైనికుని జన్మదిన వేడుకలు





**కంచికచర్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :** ప్రజల బాగోగులకై నిత్యం తెల్లవారు జాము నుండి పరిసరాలను శుభ్రం చేస్తూ అందరి ఆరోగ్యాలకు కారకులైన పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని కంచికచర్ల జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం నెహ్రూ సెంటర్లోని తన కార్యాలయం ఎదుట జనసేన నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికుల మధ్య తన పుట్టినరోజు కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తా అన్నారు. కష్టించి పని చేసే ప్రతి ఒక్కరూ జీవితంలో పై ఎదగాలని ఆశిస్తున్నాను అన్నారు. నిరంతర శ్రామికులైన పారిశుద్ధ్య కార్మికుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ కార్మికులందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. కార్మికులందరూ శ్రీనుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు జనసైనికులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని దేవిరెడ్డి శీనుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల పక్షాన నిలబడితే తప్పు! :ఎంపీటీసీ నూతక్కి అపర్ణ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గడ్డ మణుగు గ్రామంలో ఎంపీటీసీ నూతక్కి అపర్ణ,రాజా గృహం లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ మెంబర్ నూతక్కి అపర్ణ అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూతక్కి రాజా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గడ్డ మణుగు లోయ ప్రాంతంలో ఉన్న క్వారీల వలన రిగ్ ఘూతాలు జరిగినప్పుడు,అధిక బ్లాస్టింగ్ వలన పంట పొలాల్లో రాళ్లు పడి రైతులు నష్టపోతున్నారని, రైతుల సమస్యలు,ఒక ఎంపీటీసీ మెంబర్ గా తనకి తెలియచేస్తే, నేను రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన నిలబడటం జీర్ణించుకోలేని క్వారీ నిర్వహకుడు కొందరు మాపై అవాకులు-చవాకులు పేల్చడం హేయమైన చర్య అన్నారు.ఏది,ఏమైనా సమస్యలు ఉన్నప్పుడు రైతులతో కూర్చొని,ఆ సమస్యలను పరిష్కరించుకోవాలే కానీ, అహంకారంతో కొందరు క్వారీ నిర్వాహకులు చిన్న-సన్న కారు రైతులపై అక్రమ కేసులు బనాయించడం సబబు కాదన్నారు. మాచినేని కోటేశ్వరరావు అనే క్వారీ నిర్వాహకుడు,మేము రైతుల పక్షాన మాట్లాడినందుకు ప్రజా ప్రతినిధులను ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టడం సబబు కాదన్నారు.కొంతమంది క్వారీ నిర్వాహకులు "మాజీ మంత్రి నందిగామ సురేష్" అనుచరులమంటూ గొప్పలు చెప్పుకుంటూ,రైతులపై అక్రమ కేసులు బనాయిస్తుండటం సబబు కాదన్నారు.గడ్డ మణుగు లోయ ప్రాంతంలో అనేక క్వారీలు ఉన్నాయన, కేవలం 1,2 క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, మిగిలిన క్వారీలకు ఎలాంటి అనుమతులు లేవని ఈ సందర్భంగా తెలిపారు. త్వరలోనే రైతులతో కలిసి ఈ అక్రమ క్వారీల గురించి ఆందోళన చేపడుతున్నట్లు, అలాగే సబ్ కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బల్లెం వేణు,పావులూరి సాంబశివరావు, కోటేశ్వరరావు,గంప వెంకటేశ్వరరావు, గాంధీ, బుల్లియ్య, వెంకట్రావు,నూతక్కి నాగేశ్వరరావు, నూతక్కి రాజా, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిభకు ప్రేరణలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతిభకు ప్రేరణ కార్యక్రమంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలోని పదవ తరగతి విద్యార్థులకు గుడివాడ సాంబ శివరావు జ్ఞాపకార్థం రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభకు ప్రేరణ అవగాహన సదస్సు నిర్వహించారు. కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అవనిగడ్డ ఏఎస్డబ్ల్యుఓ, మచిలీపట్నం పరిధిలోగల సంక్షేమ వసతి గృహాల లోని విద్యార్థులకు మార్చి 2025 లో జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అన్ని పాఠ్యాంశాలలో మేలుకువలను తెలియజేశారు ఏ ఎస్ డబ్ల్యూ ఓ బి మోహన్ రావు మచిలీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ ఓ రాజశేఖర్ రెడ్డి వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొనగా దాతలైన గుడివాక శేషుబాబు విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు, ఎం ఈ ఓ 2 అన్నపురెడ్డి పిచ్చయ్య డిగ్రీ కాలేజ్ అధ్యాపకురాలు ఏ వీర కుమారి దివిసీమ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ పీజే సత్యప్రసాద్ మొదలైనవారు పాల్గొని విద్యార్థులకు ప్రేరణతో కూడిన సందేశాన్ని అందజేశారు. పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత



**చల్లపల్లి మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ప్రమాదాలు నివారించడంలో పెద్దల నుంచి పిల్లల వరకు అందరూ బాధ్యతతో వ్యవహరించాలని రవాణా శాఖ కృష్ణా జిల్లా అధి కారి బి స్వర్ణ శ్రీనివాస్ నాయక్ సూచించారు. భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం రామానగరంలోని చల్లపల్లి పబ్లిక్ స్కూల్లో హైస్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు అలాగే రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా సీట్ బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయటం ప్రమాదకరమని అన్నారు. ఇలా ఎవరైనా చేస్తే అది తప్పు అని పిల్లలు హితబోధ చేసి వారిని సీటు బెల్ట్ పెట్టుకోవాలని, అలాగే బైక్ పై వెళ్లే వారికి హెల్మెట్ పెట్టుకోవా లంటూ తప్పనిసరిగా సూచించాలని శ్రీనివాస్ నాయక్ వివరించారు. అలాగే రోడ్లపై రోడ్డు పక్కన ఉండే గుర్తులను వాటి అర్థాలను పిల్లలకు వివరించారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఆఫీసర్ సిహెచ్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ముందు చూపుతో వ్యవహరిం చాలని నిర్లక్ష్యం అతివేగం రెండింటిని దరిచేరనీయకూడదని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాం పసాద్ సింగ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచెకట్టు వేడుకలో ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.





**అమరావతి మేజర్ న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యం, సరస్వతీ దేవి అనుగ్రహంతో మంచి భవిష్యత్తు కలిగి వందేళ్ళు జీవించాలని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు చి. వణిదపు తర్షిత్, చి.వెంకట కార్తీక్లను ఆశీర్వదించారు.శుక్రవారం ఉదయం హైదరాబాదు నగరంలోని కుక్కట్ పల్లి లోని తబలా రెస్టారెంట్" లో జరిగిన "వణీదపు" వారి పంచెకట్టు వేడుకలో ఎస్.ఎస్ ఆర్.దంపతులు పాల్గొన్నారు. వీరు తల్లి దండ్రులు వణిదపు హేమంత్ కుమార్, గీతారాణీ, వణిదపు సూర్యచంద్ర రావు, విజయలక్ష్మి దంపతులు, మునగపాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. వేదపండితులు శ్రీమాన్ అక్కళంక వెంకట రమణ, శ్రీమాన్ నరసింహాచార్యులు తదితరులు పిల్లలకు వేద ఆశీర్వచనం చేశారు.

# ఘనంగా ప్రారంభమైన రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

**10న భారీ ఏర్పాట్లతో కళ్యాణోత్సవం - 11న కన్నుల పండుగల భారీ తిరునాళ్ల (రథోత్సవం)**







**నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శుక శ్యామలాంబ సహిత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో బి గంగాధర్, ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం ఏడో తేదీ నుండి ఆరు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు, ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఆలయ స్థానాచార్యులు ముదిగొండ శశాంక మౌళి ఆరాధ్య, ఆలయ పురోహితులు సన్నిధానం కిషోర్ శర్మ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు దండిభట్ల బాలకృష్ణ శాస్త్రి, ఆలయ ముఖ్య అర్చకులు ఎడవల్లి సీతారామకృష్ణ ప్రసాద్, దేవంభట్ల పవన్ కుమార్‌ల ఆధ్వర్యంలో శైవ సాంప్రదాయ పద్ధతిలో గణపతి పూజ వాస్తు పూజ దీక్షాధారణ, స్వామి వారిని పెళ్లి కుమారుని చేయడం, శుక శ్యామలాంబ అమ్మవారికి బాలా త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేక అలంకరణలో కుంకుమార్చనలు స్వామివారికి రుద్రాభిషేకాలు పూజలు జరిగాయి..

ప్రతిరోజు స్వామి వారికి అభిషేకాలు విశేషాలు అమ్మవారికి కుంకుమార్చనలు ప్రత్యేక అలంకరణలు.. 10తేదీ సోమవారం రాత్రి 9 గంటలకు స్వామి వారికి ఎదుర్కోవలోత్సవం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో పూలతో అలంకరించిన ప్రత్యేక కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణం.11 తేదీ సాయంత్రం విద్యుత్ దీప పుష్ప అలంకరణలతో పెద్ద రథంపై శుక శ్యామలాంబ సహిత రామలింగేశ్వర స్వామి రథోత్సవం, 12వ తేదీ బుధవారం పూర్ణాహుతి వసంతోత్సవంఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో గంగాధర్ తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

# నాసాకు 'నారాయణ' విద్యార్థుల ప్రాజెక్ట్ ఎంపిక




**విజయవాడ ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** అంతరిక్షంలో మానవ జీవితానికి మద్దతుపై పటమట నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రాజెక్టును స్వయంగా రూపొందించి, నాసాకు పంపి.. ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక చెయ్యబడ్డారని ఏజీఎం మురళీ కిషోర్ తెలిపారు. హై స్కూల్ రోడ్ లోని పటమట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం నాసాకు ప్రాజెక్టు పంపి ఎంపికైనా విద్యార్థులకు స్కూల్ యాజమాన్యంతో కలిసి ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తుకు పునాదులుగా ఉన్న యువతలో స్పేస్ టెక్నాలజీ పై అవగాహన కల్పించడం, మానవాళికి ఉపయోగపడే సాంకేతిక అవసరాలను ప్రజలకు తెలపడం తద్వారా శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడంలో విద్యార్థి దశమించే వారిలో సృజనాత్మకతను వెలికి తీయడమే నారాయణ సంస్థల లక్ష్యం అని తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపి ప్రశంసించారు. ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ అంతరిక్షంలో మానవ జీవితానికి మద్దతు గురించని తెలిపారు. 9వ తరగతి నుంచి సంకీర్త్ అంజన్, ఎండి. మోహల్ షరీఫ్, 7వ తరగతి నుంచి జి. చేతన్ అన్విత్, ఎం. తనుజ్ సాయి, టి. అఖిల్ చౌదరి, వై.చేతన్, 6వ తరగతి నుంచి ఎం. భరద్వాజ్, ఆర్. కార్తికేయ, ఎన్.రేవంత్ వర్మ ఈ ప్రాజెక్టుకు ఎంపికయ్యారు. వారిని స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, కో ఆర్డినేటర్ ముత్తారెడ్డి, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, అకడమిక్ డీన్ మౌనిక, నాసా ఇంఛార్జ్ జీవన్ తేజ అభినందించారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సర్కిల్ 2 పరిధిలోని గోపాల్ రెడ్డి రోడ్డు, సర్కిల్ 1 పరిధిలోని కెనాల్ రోడ్, సర్కిల్ 3 పరిధిలోని ఏపీ ఎస్ఆర్ఎంసి స్కూల్ వద్దగల అన్న క్యాంటీన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 23వ డివిజన్ ఎన్టీఆర్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్డు ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. కాంప్లెక్స్ వద్దగల యూరినల్స్ ను గమనించి గతంలో యూరినల్స్ ను తీసి మరుగుదొడ్లు నిర్మించమన్న ఆదేశాలను ఇప్పటి వరకు చేయలేదని ఆగ్రహించారు. వినాయకుని గుడి, కెనాల్ రోడ్డు, హోల్డింగ్ ఏరియా ప్రాంతం అంత పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దసరా ఉత్సవాలు, భవాని విరమణలకు వచ్చే భక్తులకు శాశ్వతమైన మరుగుదొడ్లను హోల్డింగ్ ఏరియాలో నిర్మించాలని అందుకనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. నగరంలో ఉన్న బ్రిడ్జెస్ అన్నిటికిను కంచెలు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి పెయింటింగ్ వెయ్యాలని అధికారులను ఆదేశించారు. కృష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమాల నితూచా తప్పకుండా పాటించాలని, రాజకీయ నాయకుల బ్యానర్లు ఫ్లెక్సీలు, తదితర ప్రచారాలను ఎక్కడున్నా సరే తీసేయాలని అధికారులను ఆదేశించారు. సర్కిల్ 3 పరిధిలోని ఏపీ ఎస్ఆర్ఎంసి స్కూల్ వద్ద గల అన్న క్యాంటీన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు, వాడుక నీటి సరఫరా, మరుగుదొడ్లలో మరమ్మతులు చూసి, ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు ఖచ్చితంగా పర్యవేక్షించాలని ఎటువంటి మరమ్మతులు, ఏ అన్న క్యాంటీన్లో ఉండకూడదని హెచ్చరించారు.




ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవము

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అప్పికట్ల వంశీకులు నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మగారమ్మ, అంకాలమ్మ, పోతురాజు స్వాముల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కోడూరు మండలం మాచవరం గ్రామంలో అప్పికట్ల వారి ఆధ్వర్యంలో నూతన దేవాలయ నిర్మాణం పూర్తికాగా ఈనెల ఐదవ తేదీ బుధవారం నుండి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల కార్యక్రమాలను నల్లూరు దాశరథి శ్రీనివాస దీక్షితుల బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అప్పికట్ల వారి అంకాలమ్మ తల్లి, అమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్ల విగ్రహాలకు విష్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, నిత్య హోమం,అష్టధాతువు, నవరత్న స్థాపన, విగ్రహ ప్రతిష్ట, గోదర్శనం, ఆశీర్వవచ కార్యక్రమాలు నిర్వహించగా ప్రముఖ పారిశ్రామికవేత్త వి కుర్తి శ్రీనివాస్ తన అనుచరులతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు యువనేత బడే గౌతం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వచనాలను పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ నిర్వహించగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారులని దర్శించుకుని తీర్థ అన్న ప్రసాదాలలను స్వీకరించారు.

## సెంట్రల్ జోన్ క్రీడలలో సత్తా చాటిన గన్నవరం హై స్కూల్ విద్యార్థులకు ప్రశంశలు



**గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఈ నెల 4 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు గోగినేనిపాలెం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల సెంట్రల్ జోన్ క్రీడలలో సత్తా చాటిన గన్నవరం ఉన్నత పాఠశాల విద్యార్థులను శుక్రవారం పాఠశాల లో జరిగిన కార్యక్రమం లో అభినందించారు. కాగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల సీనియర్ ఖో ఖోబాలుర జట్టు ద్వితీయ స్థానం, జూనియర్ కబడ్డీ బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించి కప్ కైవసం చేసుకుని వ్యక్తిగత పతకాలను అందుకున్నారు. అలాగే పాఠశాల 9 వ తరగతి విద్యార్థి ఆర్. తేజేష్ 800 మీటర్లు పరుగు పందెం లో బంగారు పతకం, 3 కిలో మీటర్ల పరుగు పందెం లో కాంశ్య పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగ ఆంద్ర ఖో ఖో సంఘం మాజీ కార్యదర్శి టి యస్. ఆర్. కే ప్రసాద్ విజేతలకు ట్రోఫీ లను పతకాలను అందించారు. క్రమ శిక్షణ తో సాధన చేసి భవిష్యత్ లో ఉత్తమ క్రీడాకారులు గా రాణించాలని ఆయన సూచించారు. క్రీడా రంగానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.సాంఘీక సంక్షేమ వసతి గృహము విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహస్తున్న జిల్లా అధికారి యస్. కే షాహిద్ బాబు, వార్డెన్ ప్రకాష్ లను అయన అభినందించారు. అలాగే ప్రతిభ గల క్రీడాకారులను తీర్చి దిద్దుతున్న పాఠశాల వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ప్రశంసించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయు రాలు మోహిని కృష్ణ కుమారి, నాగరాజు, మీరా సాహెబ్, ప్రకాష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
**ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999